వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 23 జూలై 2024

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వేంపల్లె, జూలై 22, ప్రభాతవార్త ః



దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులైన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, తదితర వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య సూచించారు. డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక ఇమామ్‌నగర్, తదితర ప్రాంతాల్లో ఇంటింటా ఫీవర్, లార్వాసర్వేలు నిర్వహించారు. దోమల నివారణకు సైఫోనోథ్రిన్ పిచికారి చేశారు. సిద్దయ్య మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో బాబాఫకృద్దీన్, సీహెచ్‌వో రుక్మిణి, ఆరోగ్య కార్యకర్తలు సౌభాగ్య, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

### మధు మేహానికి మందులతో పాటు

## తగిన అవగాహన అవసరం

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 22, ప్రభాతవార్త:



స్థానిక హోమస్ పేటలోని డాక్టర్ కళ్యాణ చక్రవర్తి హాస్పిటల్‌లో సోమవారం డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి వంద మందికి హెచ్‌బీఏ1సీ, ఎఫ్బివస్, పిపిబిఎస్ ఉచిత మధుమేహా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, తగిన మందులను కూడ అందించారు. బయట ప్రైవేటు ల్యాబ్‌లందూ రూ. 700 తీసుకునే ఈ పరీక్షలు ఉచితంగా నిర్వహించడం విశేశం. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మధుమేహం పట్ల ప్రజలందరూ తగిన అవగాహణ, జాగరూకతతో ఉండాలన్నారు. ముఖ్యంగా ఆహార పదార్థాల్లో మార్పుతో బాటు కనీసం అరగంట వ్యాయామం చేయడం దినసరి చర్యలో తప్పనిసరిగా ఉండాలన్నారు.

# మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో భారీ అగ్నిప్రమాదం

- కాలి బూడిదైన 25రకాల కీలకమైన ఫైల్స్
- అగ్నిప్రమాదంపై ముఖ్యమంత్రి సీరియస్
- హెలిక్యాప్టర్ ద్వారా ఘటనా స్థలానికి డిజిపి
- పది బృందాలచే ప్రమాదఘటనపై దర్యాప్తు
- ప్రమాద ఘటనపై అనుమానాలున్నాయి : డిజిపి





మదనపల్లె, జులై 22 ప్రభాతవార్త :

మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో ఆదివారం అర్థ రాత్రి భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకొంది. ఈ అగ్నిప్రమాదంలో 25రకాలకు సంబంధించి రెవెన్యూ రికార్డులు కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాద ఘటనపై స్వయాన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు స్పందించి రెవెన్యూశాఖపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రమాద ఘటనపై వివరాలు క్షుణ్ణంగా పరిశీలించేందుకు రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమలరావు, సిఐడి ఛీఫ్ రవిశంకర్‌లు హ్యాలిక్యాప్టర్ ద్వారా సోమవారం మదనపల్లెకు చేరుకొన్నారు. సబ్‌కలెక్టరేట్‌లో చోటు చేసుకొన్న అగ్నిప్రమాద సంఘటనకు సంబంధించి సుమారు 3గంటల సేపు క్షణ్ణంగా పరిశీలించారు. సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో చుక్కల భూములు, నిషేదిత భూములు రికార్డులు ఉండే 22-ఏ సెక్షన్ కార్యాలయంలో ప్రమాదం జరిగినట్లు పలు అనుమానాలకు తావిస్తోంది. ఇటీవల మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో పెద్దఎత్తున భూ కబ్జాలు జరిగాయన్న ఆరోపణలు వచ్చాయి. ఈప్రమాదంలో కీలకమైన రెవెన్యూ రికార్డులు, డాక్యుమెంట్లు దగ్ధం కావడం పట్ల పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ప్రమాద ఘటనను తెలుసుకొన్న వెంటనే జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్, ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడులు ఉదయాన్నే సబ్‌కలెక్టర్ కార్యాలయంకు చేరుకొని జరిగిన ప్రమాద సంఘటనను ప్రభుత్వ ఉన్నతాధికారులకు తెలియజేశారు. ఆదివారం సెలువురోజు అయినప్పటికి సబ్‌కలెక్టరేట్‌లో గౌతంతేజ్ అనే ఉద్యోగి రాత్రి 11 గంటల వరకు కార్యాలయంలో ఉండడం వల్ల ప్రమాదం పట్ల పలు అనుమాణాలు రేకెత్తిస్తున్నాయని అధికారులు తెలిపారు. ఏది ఏమైనా రాష్ట్రంలోనే రెవెన్యూ డివిజన్‌గా పేరు పొందిన మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడం రాష్ట్రంలోనే సంచలనం రేపింది. రాత్రి 11.30గంటలకు అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో సోమవారం తెల్లవారుజామున 2.30గంటల వరకు అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది ఆర్పారు. ఈ ప్రమాదంలో తంబళ్లపల్లె, మదనపల్లె, పీలేరు, పుంగనూరు నియోజక వర్గాలకు చెందిన కీలకమైన రెవెన్యూ రికార్డులు, డాక్యుమెంట్లు కాలి బూడిద అయ్యాయి. ఇక్కడ ఎన్నికల అధికారిగా పనిచేసిన ఆర్డీఓ హరిప్రసాద్ బదిలీ కావడం, మదనపల్లెకు నూతన సబ్‌కలెక్టర్‌గా మేఘ స్వరూప్ నియామకం అయ్యారు. ఈనేపధ్యంలోనే ఈ అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. గతంలో జరిగిన రెవెన్యూ అవకతవకలకు సంబంధించి ఎక్కడ బయట పడుతాయోనని కిందిస్థాయి ఉద్యోగులే అగ్ని ప్రమాదానికి కారకులై, విద్యుత్ సర్క్యూట్ పేరుతో ప్రచారం నిర్వహించారని ఆరోపణలు వినపడుతున్నాయి. పరిశీలన కార్యక్రమంలో జిల్లాఏఎస్‌పి రాజ్‌కమల్, డిఆర్‌ఓ సత్యనారాయణరావు, ఆర్డీఓలు హరిప్రసాద్, రంగస్వామి, మోహన్‌రావు పాల్గొన్నారు.

### అగ్నిప్రమాదంపై అనుమనాలు ఉన్నాయి : డిజిపి

మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు ఉన్నాయని డిజిపి ద్వారక తిరుమలరావు తెలిపారు. సోమవారం ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ ప్రమాదం విద్యుత్ సర్క్యూట్‌తో జరిగినది కాదని మరో ప్రమాదంతో ఈ ఘటన చోటు చేసుకొందన్నారు. ఈ ప్రమాదంపై ట్రాన్స్‌కో సిఎండి సంతోషరావు, సిఐడి ఛీఫ్ రవిశంకర్‌లతో కలసి సుమారు 3గంటల సేపు దర్యాప్తు చేశామన్నారు. ప్రమాదం ఘటనా స్థలంలో అగ్నిపుల్లలు, వివిధ రకాల వస్తువులు పడిఉండడం గుర్తించామన్నారు. సబ్‌కలెక్టరేట్‌లో 22-ఏ కు సంబంధించి కీలకమైన రికార్డులు, డాక్యుమెంట్లు ఉన్న ప్రాంతంలోనే ప్రమాదం చోటు చేసుకొందన్నారు. ఈ అగ్నిప్రమాదంతో 25రకాల ఫైల్స్ దగ్ధమయ్యాయన్నారు. ఈ ప్రమాదానికి సంబంధించి ఆర్డీఓ కలెక్టర్‌కు, ఎస్‌పిలకు సమాచారం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ప్రమాదం పట్ల పలు అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ ప్రమాదం సంబవించి కీలకమైన సమాచారం కోసం ఏఎస్‌పి ఆధ్వర్యంలో పది బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. త్వరలోనే ఈ అగ్నిప్రమాద నింధితులను పట్టుకొని నిగ్గు తేల్చుతామన్నారు. డాగ్ స్కాడ్ ద్వారాకూడా పరిశీలించడం జరిగిందన్నారు. డిజిపి వెంట కలెక్టర్ శ్రీధర్, ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు, డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

### అగ్నిప్రమాదం వెనుక వైకాపా హస్తం : టిడిపి నాయకులు

సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన అగ్ని ప్రమాదం వెనుక మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హస్తం ఉందని టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు, టిడిపి తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, తంబళ్ళపల్లె జయచంద్రారెడ్డిలు ఆరోపించారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయం వద్ద వారు మీడియాతో మాట్లాడుతూ కీలకమైన రెవెన్యూ రికార్డులు దగ్ధం కావడం పలు అనుమానాలకు తావిస్తొందన్నారు. వైకాపా నాయకుల భూదందాలు బయటకు వస్తాయనే ఈ ఘటనకు పాల్పడ్డారన్నారు. ముఖ్యమంత్రి స్పందించడంతో సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు డిజిపి వెల్లడిస్తారని తెలిపారు. ప్రమాదానికి కారకులైన ఉద్యోగులపైన, వైకాపా నాయకులపైన కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని డిజిపికి వారు వినతిపత్రం అందజేశారు.








# అర్జీదారుల సమస్యలపై తక్షణమే స్పందించాలి - కలెక్టర్







కడప, జూలై 22, ప్రభాతవార్త

జిల్లా నలుమూలల నుండి వ్యవప్రయాసలు ఓర్చి జిల్లా కేంద్రానికి వచ్చే అర్జీదారుల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి విచారించి పరిష్కారమార్గాలను చూపాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్ని ప్రభుత్వశాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్‌హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శివశంకర్‌తోపాటు డిఆర్‌ఓ గంగాధర్‌గౌడ్, డిఆర్‌డిఎ పిడి ఆనందనాయక్‌లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీతగడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సికెదిన్నె మండలం బాలుపల్లెకు చెందిన నాగేశ్వరి తనకు వితంతు పింఛను మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. అలాగే సికెదిన్నె మండలం పబ్బాపురంకు చెందిన సి లక్ష్మిదేవి తనకు చెందిన 4.94 ఎకరాల భూమికి పట్టాదారు పాసుపుస్తకం ఆన్‌లైన్ భూమి రికార్డులు జారీ చేయాలని కోరుతూ కలెక్టర్‌కు విన్నవించారు. పోరుమామిళ్ల మండలం రంగసముద్రంకు చెందిన ఆర్ వెంకటసుబ్బయ్య తన భూమిని ఇతరులు ఎలాంటి రికార్డులు లేకుండానే వారిపేరు మీద ఆన్‌లైన్ చేయించుకున్నారని, తమ పేరున ఆన్‌లైన్ చేయించి న్యాయం చేయాలని కలెక్టర్‌కు విన్నవించారు. చెన్నూరు మండల కేంద్రంలోని చెన్నూరు కొత్తగాంధీనగర్‌కు చెందిన ఎద్దుల వెంకటేష్ మండల రెవెన్యూ కార్యాలయంలో దొంగలింపబడిన రెవెన్యూ రికార్డుల విషయమై సంబంధిత విఆర్‌ఓను విచారించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

### చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన

## ముగ్గురు రెవెన్యూ అధికారులు సస్పెండ్

: నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తే కఠిన చర్యలు తప్పవు

: రెవెన్యూ కార్యాలయాల వద్ద నైట్ వాచ్‌మెన్ తప్పనిసరి

: జిల్లా కలెక్టర్ శివశంకర్ గౌతమ్

బద్వేలు, జూలై 22 ప్రభాతవార్త :

చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన బి.కోడూరు మండలానికి చెందిన ముగ్గురు రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ సస్పెండ్ చేశారు. సోమవారం వీటికి సంబందించిన ప్రకటనను కలెక్టర్ కార్యాలయం నుంచి విడుదల చేశారు. వివరాల మేరకు బద్వేలు డివిజన్ బి.కోడూరు మండలం, మునెల్లి రెవెన్యూ గ్రామ సర్వేనెంబరులో 4.27 ఎకరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన స్థలాన్ని డిప్యూటి తహశీల్దారు విద్యాసాగర్, గ్రామ సర్వేయర్ ప్రవీణ్‌కుమార్, వీఆర్వో గురవయ్యలు 2023 అక్టోబర్ 28వ తేదిన రికార్డులను తనిఖీ చేయకుండా, ప్రాథమిక విచారణ లేకుండా నిబంధనలకు వ్యతిరేకంగా కొండా సుబ్బమ్మకు మ్యూటేషన్ చేశారు. దీంతో కొండా సుబ్బమ్మ 2024 ఫిబ్రవరి 14వ తేదిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో మార్టిగేజ్ చేసి రూ.8 లక్షలు రుణం తీసుకున్నారు. అయితే వీటిపై అనుమానాలు రావడంతో ఈ వ్యవహారంపై బద్వేలు ఇన్‌చార్జి ఆర్డీవో చంద్రమోహన్‌ను విచారణాదికారిగా నియమించింది. ఈ ముగ్గురు రెవెన్యూ అధికారులు ప్రాథమిక విచారణ చేయకుండా దురుద్దేశ్యంతో నిబంధనలకు వ్యతిరేకంగా డిప్యూటి తహశీల్దారు, సర్వేయర్, వీఆర్వోలు మ్యూటేషన్ విషయంలో తప్పు చేసినట్లు నివేదిక ఆధారంగా తెలుస్తోంది. దీనిపై జిల్లా కలెక్టర్ ఈ ముగ్గురు అధికారులను తక్షణమే సస్పెండ్ చేశారు. అంతేకాకుండా వీరిపై క్రమశిక్షణా చర్యలలో భాగంగా, ఛార్జస్‌ను కూడా ఫ్రేమ్ చేశారు. ఇక మీదట ఏ అధికారి అయినా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడినా నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేసినా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని రెవెన్యూ కార్యాలయాల వద్ద రాత్రి సమయాలలో వాచ్‌మెన్ ఏర్పాటు చేయాలని ఆర్డీవో, తహశీల్దార్లకు సూచనలు ఇవ్వడం జరిగిందని, తప్పనిసరిగా నైట్‌వాచ్‌మెన్ ఏర్పాటు చేయాలని సూచించారు.

### 7 ఎర్రచందనం దుంగలతో పాటు

## 2 మోటారు బైకులు స్వాధీనం

- ముగ్గురు స్మగ్లర్లు అరెస్టు

సుండుపల్లె, జూన్ 24, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కావలిపల్లి రాయవరం సెక్షన్ వద్ద మామిడి తోటలో 7 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు ముగ్గురు స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 2 బైకులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. టాస్క్‌ఫోర్స్ తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబు సూచన మేరకు ఆర్ఐ (ఆపరేషన్స్) సురేష్‌కుమార్‌రెడ్డికి చెందిన ఆర్ఎస్సై కె.సురేష్‌బాబుకు చెందిన టీం ఆదివారం నుంచి చెక్‌పోస్టుల వద్ద తనిఖీ నిర్వహించారు. సోమవారం తెల్లవారు జామున రెడ్డివారిపల్లి, మాచిరెడ్డిపల్లె వైపున ఉన్న మామిడి తోట వద్ద అనుమానాస్పందంగా ఉన్న వ్యక్తులు కనబడడంతో తనిఖీ చేయగా ఒక వ్యక్తి బైకులో పరారయ్యాడని మిగిలిన ముగ్గురు వ్యకక్తులను, ఎర్రచందనం దఉుంగలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితులు సురేష్, అశోక్, తిరుమలయ్యలపై కేసు నమోదు చేసి తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సీఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో అటవీ శాఖకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే ఇదేనా...?

: రూ.130 కోట్ల నిధులలో పాలకులకు ఈ రోడ్డు కనపడలేదా

: వర్షం వస్తే ఈ ప్రాంత వాసులకు నరకమే

: టీడీపీ నాయకుడు గెలవడమే ఈ వార్డుకు శాపమా



బద్వేలు, జూలై 22 ప్రభాతవార్త :

గత వైసీపీ హయాంలో బద్వేలుకు రూ.130కోట్లు నిధులు తెచ్చాం. ఇక అంతా అభివృద్దే అని ఊదరగొట్టిన ప్రభుత్వానికి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వెనుక వైపు ఉన్న మహబూబ్ నగర్ కనిపించకపోవడం బాధాకరం. ముఖ్యమైన విషయం ఏమిటంటే జనసంచారం లేని చోట్ల కూడా రోడ్లు వెలిసాయి. జనావాసాలు ఉన్న మహబూబ్‌నగర్‌లోని మురికి నీరు మున్సిపల్ పాలకవర్గానికి కనిపించకపోవడం ఆ ప్రాంత వాసుల దురదృష్టం. ఒక్కసారి అక్కడి పరిసరాలు చూస్తే ప్రజలు మున్సిపాలిటీలో ఉన్నారా లేక మురికివాడలలో ఉన్నారా అనే సందేహం కలుగుతుంది. ఈ వార్డుకు మున్సిపల్ కౌన్సిలర్‌గా టీడీపీ నాయకుడు గెలవడమే తమ పాలిట శాపమైందని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకసారి ఈ వార్డును చూస్తే ఎంతటి వారికైనా మనసు చివుక్కుమంటుంది. అసలే వర్షాకాలం మాములుగానే మున్సిపాలిటీలో దోమలు అధికమై కనీసం ఫాగింగ్ కూడా చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అలాంటిది ఇంతటి మురికి ప్రాంతంలో అందునా వర్షం వచ్చిందంటే దోమలతో రోగాల బారినపడి వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మారింది. టీడీపీ యువనేత తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజులలోపు సమస్యలన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు తమవార్డుపై దృష్టి పెడితే ఈ ప్రాంత వాసులు రుణపడి ఉంటామని వార్డు పరిస్థితి కూడా ఇప్పటికైనా మారుతుందేమోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు. అలాగే నూతన బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ ఈ వార్డుపై తప్పక దృష్టి పెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కోరుతున్నారు. మాములురోజులలో ఆర్టీసీలోని మురికి నీరు ఇటు వైపు వస్తూ అక్కడి వాతావరణం మురికిమయంగా ఉంటుంది. ఇక వర్షం వస్తే ఆప్రాంత వాసుల పరిస్థితి చెప్పనలవి కానిది. రాత్రిపూట చిన్నారులు, పెద్దలు బయటకు రావాలంటేనే హడలెత్తి పోతున్నారు కారణం ఎక్కడ ఏ విషపురుగు కాటుకు బలవుతామేనని బెంబేలెత్తుతున్నారు. ఈ ప్రాంతవాసులు పలుమార్లు అధికారుల చుట్టూ, పాలకుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో చేసేదేమి లేక బిక్కుబిక్కుమంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ వార్డులో నూతనంగా రోడ్డును ఏర్పాటు చేసి తమ సమస్యను తీర్చాలని ఆ వార్డు ప్రజలు కోరుతున్నారు.

## రెవెన్యూలో రికార్డుల రూములకు భద్రత పెంచాలి : సిపిఐ

**బి.కొత్తకోట, జులై 22 ప్రభాతవార్త :**

మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో ఆదివారం అర్ధరాత్రిలో డాక్యుమెంట్లు, ఫైల్స్ దగ్ధమయ్యాయని తెలిపారు. ఈ సంఘటనను తీ వ్రంగా పరిగణలోకి తీసుకొని సిపిఐ నాయకులు తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఇరు మండలాల్లో ఉన్న తహశీల్దార్ కార్యాలయాల్లోని రికార్డుల రూములకు పటిష్టమైన భద్రత కల్పించాలని సిపిఐ కార్యదర్శి మనోహర్‌రెడ్డి తెలిపారు. మదనపల్లె అతిపెద్ద రెవెన్యూ డివిజన్ కావడం, అందులో పట్టణ నడిబొడ్డున ఉండే కార్యాలయంలో ఇలాంటి అగ్నిప్రమాద సంఘటనలు జరిగి రికార్డుల భద్రత కరువు కావడంతో మరి తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులకు భద్రత ఎక్కడ ఉంటుందని ఆవేదన చెందారు. అగ్నిప్రమాద సంఘటనకు పాల్పడిన వారిని ఎంతటి వారినైనా విడిచిపెట్టకుండా కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలనో సిపిఐ మండల నాయకులు రఘునాథ్, అష్రఫ్‌వల్లి, తంబయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## దళితుల భూమిలో అరటి పిలకలు పీకి వేత

**పుల్లంపేట, జూలై 21, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అనంతసముద్రం రెవెన్యూ పరిధిలో బాసరపల్లి అరుంధతి వాడకు చెందిన కడెం పెంచలయ్యకు సర్వేనెంబర్ 139లో రెండు ఎకరాల 60సెంట్లు డికెటి భూమి కలదు. అందులో సుమారు వెయ్యి పిలకలను అనంతసముద్రం గ్రామానికి చెందిన అగ్రవర్ణాల వాళ్లు పుల్లంపేట రెవెన్యూ కార్యాలయానికి తప్పుడు సమాచారం ఇచ్చి తన భూములను అరలిపలకలను పీకి వేయించారని దళితుడు కడం పెంచలయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. అనంత సముద్రం రెవెన్యూ గ్రామంలో సుమారు 70ఎకరాలు ఒకే కుటుంబానికి చెందిన వారి పేర్లు పైన డీకేటి భూములు ఉన్న అధికారులు స్పందించలేదని దళితుడైన నాపైన కనికరం లేకుండా అరటి పిలకలను పీకేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విశయమై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## పిల్లలందరికీ విధిగా పౌష్టికాహారాన్ని అందించాలి

**చిట్వేలి, జులై 22, ప్రభాతవార్త:**



అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వ మెనూ నరపకారం క్రమం తప్పకుండా పిల్లలందరికీ విధిగా పౌష్టికాహారాన్ని అందించాలని చిట్వేలి ప్రాజెక్టు సీడీపీవో రాజేశ్వరి పేర్కొన్నారు. సోమవారం ప్రాజెక్టు పరిధిలోని 140 మంది సహాయక సిబ్బందితో వెలుగు కార్యాలయంలో సమావేశం నిర్వమించారు. అనంతరం తాను మాట్లాడుతూ అంగన్‌వాడీలో ఫ్రీ స్కూలు గుండె కాయ వంటిదని అలాంటి స్కూలు పిల్లందరీ పట్ల అప్రమత్తంగా ఉంటూ వారి ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత సహాయకులపై ఉందన్నారు. గర్భవతులు, బాలింతలు, పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ చిట్వేలి ప్రాజెక్టు గ్రేడ్-1 సూపర్‌వైజర్లు వసుంధరమ్మ, విజయకుమారి, విశాలాక్షి, సురేఖ, రాణి, అంగన్‌వాడీ హెల్పర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడు అరెస్ట్

**కడప క్రైం, జులై 22, ప్రభాతవార్త:**

కడప నగరంలోని తాలూకా పోలీసు స్టేషన్ పరిధిలో ఈనెల 19వ తేదీ రాత్రి బిల్టప్ సమీపంలో పుత్తా ఎస్టేట్‌లోని ఖాళీ స్థలంలో చింపిరి వెంకటేష్(32) అనే వ్యక్తిని అతనితో పాటు మద్యం సేవిస్తూ గొడవపడి కడప రవీంద్రనగర్‌కు చెందిన సాదిక్ వలీ మద్యం బాటిల్‌తో గొంతులో పొడిచి దారుణంగా హత్య చేశారు. ఈ సంఘటనలో నిందితుడు సాదిక్ వలీని కడప తాలూకా సీఐ తిమ్మయ్య , ఎస్సై మల్లికార్జున తమ సిబ్బందితో కలిసి సోమవారం అతని ఇంటి వద్ద అరెస్టు చేశారు.

## రూ.22కోట్లతో మహిళా సంఘాలకు ఆర్థిక ప్రణాళిక

**- శ్రీనిధి మేనేజర్ అమరావతి**

**తంబళ్లపల్లె, జులై 22, ప్రభాతవార్త:**



నియోజకవర్గంలోని 5 మండలాల మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి 2024-2 ఆర్థిక ఏడాదికి గాను రూ.22.46కోట్లు ప్రణాళిక సిద్ధం చేసినట్లు శ్రీనిధి మేనేజర్ అమరావతి తెలిపారు. సోమవారం ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనిధి మేనేజర్ మాట్లాడుతూ మహిళా సభ్యులకు రూ.22.46 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. సభ్యులు సకాలంఒల 11% వడ్డీతో తమ పొదుపు ఖాతాలో జమ చేయాలన్నారు. ఏటీఎం గంగాధర్ మాట్లాడుతూ శ్రీనిధి శ్రీనిధి ద్వారా రుణాలు పొందే మహిళా సంఘ సభ్యులు తమ వ్యాపారాలలో అభివృద్ధి చెంది రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. ఈ సమీక్షలో మండల సమాఖ్య అధ్యక్షురాలు రామలక్ష్మి, సీసీలు ఆదిలక్ష్మి, అంశీరా బేగం, భద్రయ్య, సంఘ మిత్రలు పాల్గొన్నారు.

## ఛర్మంపై స్పర్శలేని మచ్చలు కుష్టు వ్యాధి లక్షణాలు కావచ్చు

**రామాపురం, జులై 22, ప్రభాతవార్త:**



ఛర్మంపై స్పర్శ లేని మచ్చలు కుష్టు వ్యాధి లక్షణాలు కావచ్చు. వెంటనే గ్రామాల్లోకి వస్తున్న ఆరోగ్య కార్యకర్తకు చూపించాలని ఎంఎల్‌హెచ్‌పీ తులసమ్మ అన్నారు. మండలంలోని సరస్వతిపల్లె పంచాయతీ దళితవాడలో సోమవారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధి లక్షణాలపై సర్వే నిర్వహించారు కుష్టు వ్యాధికి సంబంధించిన మందులు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా లభిస్తాయని తెలిపారు. ప్రాథమిక దశలో మందులు వాడడం వల్ల అంగవైకల్యం నిర్మూలనకు సహకరించాలని కోరారు.

## ప్రజా వేదికను సద్వినియోగం చేసుకోండి

**రామాపురం, జులై 22, ప్రభాతవార్త:**



ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికను అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అక్కడికక్కడే పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ పరిష్కారంలో ఎప్పుడు నిర్లక్ష్యం వహించరాదని ఆయన అన్నారు. రైతులు తమ గ్రామాల పరిధిలోని సమస్యలను అధికారుల దృష్టికి తేవాలన్నారు. ప్రధానంగా భూములకు సంబంధించిన అంర్జీలు రైతులు అధికంగా ఫిర్యాదు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖ ఏఈ వరప్రసాద్‌రెడ్డి, ఎంఈవో రామకృష్ణుడు, జయచంద్ర, డీటీ ఆర్ఐ రవికుమార్, సూపర్‌వైజర్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన చైర్మన్‌ను కలిసిన బద్వేలు నియోజకవర్గ సమన్వయకర్త

**బద్వేలుఅర్బన్, జూలై 22 ప్రభాతవార్త :**

పౌరసరఫరాశాఖ మంత్రి జనసేన పార్టఈ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను జనసేన పార్టీ బద్వేలు నియోజకవర్గ సమన్వయకర్త బసివిరమేష్‌ను కలిసి రేషన్ డీలర్ సప్లై గురించి వివరించడం జరిగింది. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.



## రాష్ట్ర మాలమహానాడు అధికార ప్రతినిధిగా హరి

**కలికిరి, జులై 22, ప్రభాతవార్త:2**



రాష్ట్ర మాల మహానాడు యూనియ న్ ప్రతినిధిగా కలికిరి మండలంలోని ఎస్టీడీ వి.హరిని నియమిస్తూ జాతీయ మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ యమలా సుదర్శనం ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం తిరుపతిలో రాష్ట్ర మాలమహానాడు యూనియన్ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించా రు. ఈ సమావేశంలో మండలానికి చెందిన ఎస్టీడీ వి.హరిని నియమిస్తూ రాష్ట్ర కార్యవర్గ సంఘం తీర్మానించి ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా జాతీయ మాలమహానాడు వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మాట్లాడుతూ కొత్తగా ఎంపికైన మాలమహానాడు అధికార ప్రతినిధి అయిన హరికి రాష్ట్రంలోని కమిటీ సభ్యులతో సయన్వయం చేసుకొని మాలమహానాడు యూనియన్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అదే విధంగా జిల్లా నియోజకవర్గం మండల స్థాయిలలో నూతన కమిటీని ఏర్పాటు చేసి మాలమహానాడు సంఘం సభ్యులు కులస్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీసి వాటిని గుర్తించి వాటిపై ప్రభు త్వంపై పోరాటాలు చేసి మాల మహానాడు కుటుంబ సభ్యులకు అండగా ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలమహానాడు ప్రెసిడెంట్ స్వర్ణ వెంకటయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## కడప నగర వాసుల అర్జీలను తక్షణమే పరిష్కరిస్తాం

**కడప కార్పొరేషన్, జులై 22, ప్రభాతవార్త:**



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం కడప నగర పాలక సంస్థలో వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు సంబంధిత శాఖాధిపతులు, నగరపాలక సిబ్బందితో కలిసి అడిషనల్ కమిషనర్ కె.రాకేష్ చంద్ర, డిప్యూటీ కమిషనర్ పి.శ్రీనివాసులు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా.ఎం. చంద్రశేఖర్, ఎస్ఈ రత్నాల రాజులు నిర్వహించారు. వచ్చిన అర్జీలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కడప నగరవాసులకు సంబంధించిన అర్జీలను తక్షణమే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటరామిరెడ్డి, సిటీ ప్లానింగ్ ఆఫీసర్ సూరజ్‌కుమార్, ఏసీపీ నాగేంద్ర, ఈఈలు నారాయణరావు, ధనలక్ష్మి, డీఈలు కరీముల్లాఖాన్, రాజేష్, వేణుగోపాల్, లక్ష్మీనరసింహ, కిరణ్, అబిద్ హుసేన్, ఏఈలు మణిగోపాల్‌రెడ్డి, అంజలికుమార్, ప్రతాప్‌రెడ్డి, నాగార్జున, శ్రీకాంత్, చంద్రశేఖర్, పవన్‌కుమార్, సూపరింటెండెంట్‌లు గుర్రప్ప, రాజశేఖర్, శ్రీనియర్ అసిస్టెంట్లు రవిబాబు అబ్దుల్ గఫార్, అమానుల్లా పాల్గొన్నారు.

## కోరమాండల్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదుస్సు



**మైదుకూరు రూరల్,జులై 22,ప్రభాతవార్త:**

కృషి విజ్ఞాన కేంద్రం,ఒనిపెంటలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారు అరటి,వసుపు రైతు ఉత్పత్తిదారులు సంఘం సహకారంతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఇందులో ముఖ్యమైన అధికారలు రైతులకు పలు సూచనలు సలహాలతో మాట్లాడుతూ డాక్టర్ ఎం.బాలకృష్ణ,సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి పసుపు.మామిడి,అరటి మరియు మిరపలో పోషక యాజమాన్య సద్దతుల గురించి వివరించారు.తరువాత జీవన ఎరువుల ప్రాముఖ్యత వాటి ఉపయోగాలు తెలియజేశారు.ఎల్.వి రమణారెడ్డి జోనల్ మేనేజర్,నెల్లూరు జోన్ కోరమాండల్ కంపెనీలో ఉన్న వివిధ రకాల ఎరువులు మరియు కంపెనీ వారు రైతుల కోసం చేసే వివిధ సేవలు, శిక్షణ కార్యక్రమాల గురించి తెలియజేశారు. డాక్టర్.టి సుధాకర్ రెడ్డి,డివిజనల్ అగ్రానమిస్ట్ కంపెనీలోని వివిధ రకాల సేంద్రియ ఎరువులు,పోషకాలు, నానో డిఏపి గురించి వివరించారు.ముఖ్యంగా నానో డిఏపి వల్ల అధిక ఎదుగుదల మరియు దిగుబడి వస్తుంది అని తెలియజేశారు.నర్సిరెడ్డి సీనియర్ అగ్రానమిస్ట్,పంట ఆధారతి ఎరువులు మరియు సేంద్రియ ఎరువుల గురించి వివరించారు.టి.బాల నరసింహారెడ్డి,ఎఫ్ పి ఓ చైర్మన్,కోరమాండల్ రైతులకు మరిన్ని శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సభా ముఖంగా తెలియజేశారు.డాక్టర్ శ్రీ.విద్యా రాణి, శాస్త్రవేత్త, విస్తరణ విభాగం రైతు సహకార సంఘాల ప్రాముఖ్యత గురించి వివరించారు. డాక్టర్ ఎస్.ఫిరోజ్ హుస్సేన్,శాస్త్రవుత్త,విస్తరణ విభాగం రైతు సహకార సంఘాల ప్రాముఖ్యత గురించి వివరించారు.డాక్టర్ బి.ఎస్ క్రాంతి శ్రీ,శాస్త్రవేత్త గృహ విజ్ఞాన విభాగం అరటి మరియు చిరుధాన్యాల పంటలలో విలువ ఆధారిత పదార్థాల గురించి వివరించారు.అనంతరం కోరమాండల్ వారు డ్రోన్ యొక్క ఉపయోగాలను డెమో రూపంలో రైతులకు చూపించారు.డ్రోన్ వల్ల తక్కువ సమయంలో రైతులకు శ్రమ లేకుండా ఎక్కువ ఎకరాలకు పిచ్చికారి చేయవచ్చని డాక్టర్ ఎం.బాలకృష్ణ వివరించారు.తరువాత రైతులతో చర్చ కార్యక్రమం. క్విజ్ ప్రోగ్రాం నపు నిర్వహంచి గెలుపొందిన రైతులకు బహుమతులు అందజేశారు.ఇందులో ఏ.లింగారెడ్డి,డిప్యూటీ మేనేజర్,కడప,సచిన్ అగ్రానమిస్ట్ కడప మరియు ప్రసాద్ పాల్గొన్నారు.ఆదిరెడ్డిపల్లె,మిట్టమానుపల్లి,ఒనిపెంట, లెక్కల వారి పల్లె,మదిరేపల్లి,నారుపల్లె, అక్కులాయపల్లె, కేశలింగాయ్యపల్లె,శెట్టివారిపల్లె మరియు సుంకులు గారిపల్లె,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించండి

**దువ్వూరు, జూలై 22, ప్రభాతవార్త:**



స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వినతిపత్రాలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ సుగుణ శ్రీలు అన్నారు. ఈ సంధర్భంగా పలు సమస్యలను స్థానిక తహసీల్దార్‌కు, ఎంపీడీఓకు విన్నవించారు. తమ భూములను ఆన్‌లైన్ చేయాలని, అలాగే వీధి రోడ్లు, తదితర వాటిపై వినతిపత్రాలు అందజేశారు. అనంతరం జిల్లా అధికారులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. సీజనల్ వ్యాధులు, డయేరియా వంటి వాటిపై శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వీఆర్ఓలు, కార్యదర్శులు పాల్గొన్నారు.


## నేడు పొలం పిలుస్తుంది

**దువ్వూరు, జూలై 22, ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు మంగళవారం ఇడమడక, నారాయణపల్లె గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు సాగుచేసిన పంటలను పరిశీలిస్తామని, అలాగే వాటి సస్యరక్షణ చర్యలు, పంట ఎదుగుదల వాటిపై వివరిస్తామన్నారు. అలాగే రెండు గ్రామాల్లోనూ గ్రామ సభలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తాళ్ళమాపురం జడ్పీహెచ్ స్కూల్‌ను సందర్శించిన ఉప విద్యాశాఖ అధికారి

**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 22, ప్రభాతవార్త:**



తాళ్ళమాపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఉప విద్యాశాఖ అధికారి సోమవారం పరిశీలించారు. పదవ తరగతి విధ్యార్ధులకు అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఇప్పటివరకూ జరిగిన అన్ని సబ్జెక్టులను అనగా తెలుగు, హిందీ, ఇంగ్లీష్, సైన్స్, సోషల్ ఇలా ప్రతి సబ్జెక్టును పిల్లలందరి ఒక్కొక్కరిగా ఒక్కొక్క సబ్జెక్టులో ప్రశ్నలు అడుగుతూ వారి యొక్క పరిశీలన జ్ఞానాన్ని స్థాయిని గురించి తెలుసుకొన్నారు. ఇందులో అడిగిన పిల్లలు అందరూ ఇచ్చిన సమాధానానికి ఆయన సంతృప్తి వ్యక్తం చెందారు. తర్వాత పిల్లలతో పదవ తరగతి అన్నది చాలా కీలకమైన దశ అని పాఠశాలకు ఒక్కరోజు కూడ సెలవు పెట్టకుండా ప్రతి రోజు హాజరయ్యి ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను అవగాహణతో అర్థం చేసుకొని బాగా చదివి మంచి మార్కులతో పాస్ కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా కడప ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వై.గోపినాథ్ రెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శిక్షా సాప్తహ్‌తో విద్యాభివృద్ధి సాకారం

**- తల్లిదండ్రులు స్థానికుల సహకారంతో ముందుకు**

**- ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి వెల్లడి**

**సంబేపల్లె, జులై 22, ప్రభాతవార్త:**



నూతన జాతీయ విద్యా విధానం అమలులోనికి వచ్చి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా విద్యాభివృద్ధి సాకారానికి శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, అన్నమయ్య జిల్లా డీఈవో శివప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 22 నుంచి 28 వరకు నిర్వహిస్తున్న శిక్షా సప్తాహ్ వారోత్సవాలలో భాగంగా అన్ని పాఠశాలల్లో 22న బోధన అభ్యసన సామగ్రి ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ వారోత్సవాల్లో సోమవారం ఉదయం పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు స్థానిక వనరులను ఉపయోగించి తయారఉ చేసిన బోధన అభ్యసన సామగ్రిని ప్రదర్శించడం జరిగిందన్నారు. ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ సృజనాత్మకత ఆలోచనలు పెంపొందించడానికి బోధనోపకరణాల ప్రదర్శన తోడ్పడుతుందన్నారు. ప్రదర్శనలో ఉంచిన రేఖా చిత్రాలు, గోడ పత్రికలు, ప్రాజెక్టులు తదితర వాటిని విద్యార్థులు, తల్లిదండ్రులు తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, కూలర్స్ హరినాథరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కేసు దర్యాప్తులో నిర్లక్ష్యం వహించారని ఫిర్యాదు

**- న్యాయం చేయాలని వృద్ధుని విజ్ఞప్తి**

**కడప క్రైం, జులై 22, ప్రభాతవార్త:**



వైఎస్ఆర్ జిల్లాలోని తాళ్ల ప్రొద్దుటూరు పీఎస్‌లో క్రైం నెంబరు 96/2024ను ఈనెల 9వ తేదీ బాధితుడైన పెద్దరంగాంరెడ్డి గారి చిన్నారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 8 మందిపై కేసు నమోదు చేశారు. బాధితుడు సోమవారం ఎస్పీ కార్యాలయానికి వచ్చి తమకు జరిగిన అన్యాయం గురించి విలేకరులకు తెలిపాడు. ఈ కేసులో నిందితులుగా ప్రస్తుతం కొండాపురం తహసీల్దారు కార్యాలయంలో డీటీగా పనిచేస్తునన రాజేశ్వరితో పాటు ప్రస్తుత రిటైర్డ్ తహసీల్దారు ప్రభాకర్‌రెడ్డి, పుల్లయ్య, బీవీ కృష్ణారెడ్డి, ఆర్.రామలక్షుమ్మ, శ్రీరంగనాథరెడ్డి, నీలకంఠారెడ్డి, రామమోహన్‌రెడ్డిలు ఉన్నారన్నారు. ఈ కేసుపై దర్యాప్తులో పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. కొండాపురం మండలం కె.సుగుమంచిపల్లి గ్రామ పొలంలో సర్వే నెంబరు 134/4లో తన భాగస్వామ్యంలోని 33 సెంట్లు భూమిని అక్రమంగా పై నిందితుల పేర్లతోరికార్డులను తయూరు చేసి అన్యాయం చేశారని తెలిపారు. ఈ సంఘటనపై ప్రస్తుతం జిల్లా ఎస్పీ ఫిర్యాదుల వేదికలో అర్జీ ఇచ్చాననీ, ఇంకా సీసీఎల్ఏ, విజిలెన్స్ విచారణకు, ఏసీబీ వారికి కూడా ఫిర్యాదు చేశానని తనకు న్యాయం చేసి భూమిని ఇప్పించేలా చూడాని కోరారు.

## ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

**- స్పందన గ్రీవెన్స్‌డే కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ లోసారి సుధాకర్**

**కడప క్రైం, జూన్ 24, ప్రభాతవార్త:**



బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ లోసారి సుధాకర్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ జి.వెంకట రాముడులు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సైబర్‌క్రైం బారిన పడ్డ బాధితులకు ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీసు అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రజలకు సైబర్ క్రైంకు సంబంధించి ఎలాంటి సమస్యలున్నా ఆన్‌లైన్ వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సైబర్‌క్రైం.గో.ఇన్ ద్వారా నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ)లో మరియు టోల్‌ఫ్రీ నంబరు 1903కి ఫిర్యాదు చేయొచ్చని ప్రజలకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీసీడీ ఎస్పీ కె.రవికుమార్ పాల్గొన్నారు. ఫొటో ఉంది: క్రైం-1:

## సుగవాసి ప్రసాద్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు



**సుండుపల్లె, జూన్ 24, ప్రభాతవార్త: 22**

సుండుపల్లె మండలం ముడుంపాడు గ్రామ టీడీపీ నాయకుడు కంచన రెడ్డయ్య గారి ఆధ్వర్యంలో సోమవారం తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి విచ్చేసి రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబుకు పూలబొకే అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ యూత్ రెడ్డిశేఖర్, నాగేశ్వర, మధు, నరేష్, నాగార్జున, నాగరాజ, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం రుచిగా ఉండేలా చూడాలి

**తంబళ్లపల్లె, జులై 22, ప్రభాతవార్త:**



విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం రుచిగా, శుభ్రంగా ఉండేలా చూడాలని టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు ఉత్తమారెడ్డి, మాజీ జడ్పీటీసీ రామచంద్ర సూచించారు. సోమవారం టీడీపీ నాయకులు స్థానిక మోడల్ స్కూలులో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భోజనం రుచిగా ఉండాలని ఆదేశించారు. విద్యార్థులకు తాగునీరు, మౌలిక సదుపాయాలపై ప్రిన్సిపల్‌ను అడిగి తెలుసఉకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్, టీడీపీ నాయకులు శంకర్‌రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాసులు, కసెట్టి వెంకటరమణ, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటీలో ఓరియంటేషన్ కార్యక్రమం

**ప్రొద్దుటూరు క్రైం, జులై 22, ప్రభాతవార్త:**




సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కాలేజీలో సోమవారం బీటెక్ ప్రథమ సంవత్సరంలో ప్రవే శం పొందిన నూతన విద్యార్థినీ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి మాట్లాడుతూ తమ కళాశాల 2009లో స్థాపించబడి 200 మంది విద్యార్థులతో మొదలై 2023 కంతా అటానమస్ పొంది ప్రతి విద్యార్థికి వంద శాతం ఉద్యోగ కల్పన కల్పిస్తే నేడు 2వేల మంది విద్యార్థులతో కొనసాగుతోందన్నారు. కరస్పాండెంట్ బసిరెడ్డి వీర కల్యాణ్‌రెడ్డి విద్యార్థులకు ఆహ్వానం పలికి తమ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి మేనేజ్‌మెంట్ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంపై కఠిన చర్యలు తీసుకోవాలి

- భూకబ్జాలు వెల్లడి అవుతాయనే ఈ ఘాతకం - టిడిపి, కాంగ్రెస్, బిజెపి, ప్రజాసంఘాల నాయకులు





మదనపల్లె, జూలై 22 ప్రభాతవార్త :

సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై సంబంధిత వారిపై కఠినచర్యలు తీసుకోవాలని టిడిపి, కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయం వద్ద టిడిపి పార్లమెంటు జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, తంబళ్లపల్లె ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి, సీడ్ మల్లికార్జుననాయుడు, ఆర్‌జె. వెంకటేష్‌లు మాట్లాడుతూ వైకాపా నేతల హస్తంతోనే సబ్‌కలెక్టరేట్‌లో కీలకమైన ఫైల్స్, రికార్డులు దగ్ధం అయ్యాయన్నారు. అనంతరం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రెడ్డిసాహెబ్, సిపిఐ క్రిష్ణప్ప, నరసింహులు, మురళి, సాంబ, సిపిఎం శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ నరేంద్ర, బిజెపి భర్నేపల్లి రవి, భగవాన్‌లు మాట్లాడుతూ భూకబ్జాలకు సంబంధించిన రికార్డులు బయట పడుతాయన్న నెపంతోనే వైకాపా నాయకులు ప్రోత్సాహంతో 22-ఏకు సంబంధించిన రికార్డులు అగ్నికి ఆహుతి అయ్యాయన్నారు. నిప్పంటించి రికార్డులన్నీ కాల్చి వేశారన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకొందన్నారు. ప్రమాద ఘటనకు సంబంధించి డిజిపి చేపడుతున్న దర్యాప్తు దృశ్యాలను చిత్రీకరించేందుకు మీడియాను అనుమతించకపోవడంతో సబ్‌కలెక్టరేట్ ముందు కొద్దిసేపు బైఠాయించి స్థానిక పాత్రికేయులు నిరసనను వ్యక్తం చేశారు. ఎట్టకేలకు డిజిపి సబ్‌కలెక్టరేట్ గేటువద్దకు వచ్చి మీడియాతో మాట్లాడుతామని చెప్పడంతో పాత్రికేయులు నిరసనలను విరమింపచేశారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

ప్రొద్దుటూరు, జూలై 22, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహణ కలిగి ఉండాలని మున్సిపల్ కమీషనర్ రఘునాధ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని ఉషోదయ హైస్కూల్ మరియు మైదుకూరు రోడ్డులోని హైస్కూల్‌లో సీజనల్ వ్యాధులు మరియు స్టాప్ డయేరియాపై విధ్యార్థులకు అవగాహణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జూన్ నుండి నవంబర్ వరకు వర్షాకాలం కావడంతో నీరు నిల్వ ఉండటం వలన దోమలు ఎక్కువగా వృద్ధి చెందుతాయని, వాటి వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, బోధకాలు మొదలగు వ్యాధులు వస్తాయన్నారు. దోమల వ్యాప్తిని అరికట్టాలంటే దోమలు పుట్టకుండా ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించి అన్ని నీటి నిల్వాలను, పాత్రలను, శుభ్రపరిచి ఆరిన తర్వాత నీరు నింపుకోవాలని, నీటిలో ఉన్న లార్వాను పారవేసి నీరు నిల్వ లేకుండా చేసుకోవాలని సూచించారు. పనికిరాని తొట్లు, డబ్బాలు, టైర్లు, కొబ్బరి చిప్పలు మొదలగు వాటిని లేకుండా చేసుకోవాలని, దోమల బెడద నుండి రక్షణ పొందుటకు దోమ తెరలు వాడాలని, జ్వరం వస్తే వెంటనే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్షలు చేసుకొని తగిన చికిత్స తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. అలాగే డా.శోభ రాణి డయేరియా గురించి మాట్లాడుతూ పిల్లలలో బేదులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరిస్తూ పరిశుభ్రమైన నీటిని తాగాలని, అన్ని రకాల ఆహార పదార్థాలపైన ఈగలు వాలకుండా మూతలు పెట్టుకోవాలని, బజారులో అమ్మే పాణిపూరి లాంటివి తినకూడదని, పిల్లలలో డయేరియా ఉందేమో గుర్తించి వారికి ఓఆర్ఎస్ మరియు జింక్ మాత్రలు వాడాలని, డయేరియా కేసులు ఎక్కువగా ఉంటే దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లాలని తెలిపారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలకు బేదులు వస్తే మా సిబ్బందికి చెప్పాలని, తినే ప్రతి సారి చేతులు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.దినేష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ నూర్ బాష, గోవిందరెడ్డి, సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## డెంగీ, మలేరియా, డయేరియాలపై అవగాహన కలిగి ఉండాలి

రాయచోటి, జులై 22, ప్రభాతవార్త:



డెంగీ, మలేరియా, డయేరియాపై విద్యార్థులకు అవగాహన ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఎన్.వాసుబాబు, డా.సాయికీర్తి మలేరియా సబ్ యూనిట్ అధికారి ప్రసాద్ యాదవ్‌లు తెలిపారు. సోమవారం రాయచోటి ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లత, సబ్ యూనిట్ అధికారి ఎన్.జయరామయ్య, మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, హెల్త్ సూపర్‌వైజర్ నూర్జహాన్, ఏఎంఎం సలీమా, ఉపాధ్యాయులు, ఆశాలు పాల్గొన్నారు.

## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత అందరిపై ఉంది

బద్వేలు అర్బన్, జూలై 22 ప్రభాతవార్త :



పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని అర్బన్ సీఐ యుగంధర్, ఎస్ఐ సత్యనారాయణ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బద్వేలు పట్టణంలో సీఐ యుగంధర్ ఆద్వర్యంలో మైదుకూరు రోడ్డు ఎన్ఎంఎస్ కళ్యాణ మండపం చుట్టుపక్కలా స్వచ్ఛభారత్ , క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని పోలీసు, మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి చేపట్టారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం, ఎక్కడ పడితే అక్కడ రోడ్లపైన మద్యం సీసాలను పడేసి అపరిశుభ్రత తలపించేలా ఉంచడం సరికాదన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రోడ్లపై చెత్తా, చెదారం వేయకుండా మునిసిపాలిటీ వారు వచ్చినపుడు వారి వాహనాలలో చెత్తను వేయాలని అలా కాకుండా ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వేసి పరిశుభ్రతను కోల్పోవద్దన్నారు. నివాసాల వద్ద పిచ్చిమొక్కలను ఎప్పటికపుడు తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలనా న్నరు. అలాగే పట్టణంలోని కళాశాలలు, పాఠశాలలు పలు ప్రాంతాలను పరిశుభ్రంగా ఉచుకోవాలని అలాకాకుండా ఎక్కడపడితే అక్కడ చెత్త, మద్యం బాటిళ్లు వేస్తే వారిపై చర్యలు తీసుకుని వారికి జరిమానా విధిస్తామన్నారు. అలాగే మద్యం సేవించేవారు కూడా బహిరంగ ప్రదేశాలలో సేవిస్తేవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు నిబంధనలకు లోబడి ప్రతి ఒక్కరూ ఉండాలని చట్టాన్ని గౌరవించాలని వారు తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో కేవి.సుబ్బారావు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ, మదుళ్లపల్లె సత్యం, కళాశల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చేతిపంపునకు మరమ్మతులు

బద్వేలు అర్బన్, జూలై 22 ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలోని గత కొద్దిరోజులుగా నీటి సమస్య రావడంతో పలువార్డులలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక పక్కవీధిలో వారానికి ఒకసారి మాత్రమే మున్సిపాలిటీ నీరు వస్తున్నాయని, గతంలో రెండు మూడు రోజులకు నీటి సమస్య లేకుండా ఉండేదని పలువురు ప్రజలు వాపోతున్నారు. గతంలో మున్సిపాలిటీలోని పలు ఏరియాలలో చేతి పంపు బోరింగు ద్వారా నీటిని ఎప్పటికపుడు వినియోగించుకునేవారమని అయితే ఇంటింటికి మునిసిపల్ కుళాయి ద్వారా నీటి సరఫరా కనెక్షన్ ఇచ్చినప్పటినుంచి గత కొంతకాలంగా నీటి సమస్యలేక చేతిపంపు బోరింగులు కనుమరుగయ్యాయన్నారు. అయితే ఇటీవల పలుచోట్ల నీటి సమస్య ఉండడం వలన వార్డులలో ఉన్న బోరింగులకు స్థానికులే మరమ్మతులు చేపట్టి నీటిని వాడుకోవలసి ఉంది. 7 వ వార్డులో పనిచేయని బోరింగ్‌లకు స్థానికంగా ఉన్న పలువురు సహకారంతో బోరింగ్‌కు మరమ్మతులు చేపట్టి 7 పైపులను లోపలికి అమర్చడంతో అక్కడ నీటి సమస్య లేకుండా బోరింగ్ ద్వారా నీటిని వాడుకుంటున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి నీటి సమస్య లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

### తమ నాయకుల ఫోటోలు లేని ఛాంబర్‌లో

## పాలన కొనసాగించలేం

మున్సిపల్ ఛైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు

ప్రొద్దుటూరు, జూలై 22, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయ చైర్‌పర్సన్ ఛాంబర్‌లో తమ వైసిపి నాయకుల ఫోటోలు లేకపోతే పాలన కొనసాగించమని మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు తెలిపారు. సోమవారం తన ఛాంబర్‌లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ గత 20వ తేదిన కొంతమంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి మున్సిపల్ కమీషనర్ ఆదేశాలతో తమ నాయకులు మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇలా ఫోటోలను తమ ఛాంబర్‌లో తొలగించడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ తరపున ప్రజలు తనను చైర్‌పర్సన్‌గా ఎన్నుకున్నారని తన ఛాంబర్‌లో తమ నాయకుల ఫోటోలు పెట్టకూడదన్న నిబంధనలు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. గతంలోని మున్సిపల్ కమీషనర్‌కు విజ్ఞప్తి చేశామని 22వ తేది సోమవారం ఉన్నతాధికారులతో మాట్లాడి సరియైన సమాధానం ఇస్తామని మున్సిపల్ కమీషనర్ చెప్పారన్నారు. ఇప్పటికైన మున్సిపల్ కమీషనర్ అలాంటి నిబంధనలు ఏవైనా ఉంటే బుధవారంలోగా తమ దృష్టికి తెస్తే ఛాంబర్‌లో తమ నాయకుల ఫోటోలు లేకుండా పాలన కొనసాగిస్తామని తెలిపారు. లేదా గురువారం నుండి ఆరు బయట చెట్టు కింద నుండి పాలన కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు వై.జయంతి, సత్యం, జీలాని, అనిల్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## ముగ్గురు స్మగ్లర్ల అరెస్ట్ - ఎర్రచందనం దుంగలు స్వాధీనం

రాజంపేట అర్బన్, జూలై 22, ప్రభాతవార్త:

రాజంపేట ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని కావలిపల్లి రాయవరం సెక్షన్ వద్ద మామిడి తోటలో 7ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు ముగ్గురు స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ చెంచు బాబు సూచన మేరకు ఆర్ఐ(ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ కే.సురేష్ బాబుకు చెందిన టీమ్ ఆదివారం రాత్రి నుంచి అన్నమయ్య జిల్లా రాజంపేట సమీపంలోని సానిపాయ రేంజ్‌లోని రాయవరం నుండి ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుంటూ వెళ్లారు. సోమవారం తెల్లవారు జామున రెడ్డివారిపల్లి-మాచిరెడ్డి గారి పల్లి రోడ్డుకు తూర్పువైపున ఉన్న మామిడి తోట వద్దకు చేరుకున్నారు. అక్కడ మూడు మోటారు సైకిళ్లపై కొందరు వ్యక్తులు కూర్చుని ఉన్నారు. వారిని చుట్టుముట్టగా, ఒక వ్యక్తి మోటార్ సైకిల్‌లో పారిపోయాడు. మిగిలిన ముగ్గురిని పట్టుకుని విచారించి, సమీపంలో ఎర్రచందనం దుంగలు కల డంప్‌ను కనుగొన్నారు. అక్కడ ఏడు ఎర్రచందనం దుంగలు ఉన్నాయి, వాటిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో అన్నమయ్య జిల్లా జిల్లేళ్లమంద పంచాయతీకి చెందిన జి.సురేష్(34), జి.అశోక్(28), మాచిరెడ్డిపల్లికి చెందిన పందిపాటి తిరుమలయ్య ఉన్నారు. వీరిని అరెస్ట్ చేసి తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సీఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో అటవి శాఖకు చెందిన సిబ్బంది కూడ పాల్గొన్నారు.

## అన్నమాచార్య అధ్యాపకురాలికి డాక్టరేట్ ప్రధానం

రాజంపేట అర్బన్, జూలై 22, ప్రభాతవార్త:



అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, రాజంపేటలోని ఈసీఈ విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న షేక్ ఫయాజ్ బేగమ్‌కు ఉత్తరప్రదేశ్ జే.ఎస్ యూనివర్సిటి పి.హెచ్.డీ ప్రధానం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణ తెలియజేశారు. ఆప్టిమైజింగ్ డేటా డెలివరి మెకానిజమ్స్ ఫర్ ఎన్ఎంస్డ్ ఫర్మామెన్స్ ఇన్ 5జీ మొబైల్ నెట్‌వర్క్ అంశంపై పరిశోధన చేసినందుకు ఫయాజ్ బేగంకు డాక్టరేట్ ప్రధానం జరిగింది. ఆమె డాక్టర్ సచిన్ సక్సేనా, ప్రొఫెసర్, ఐఐటి ఢిల్లీ వారి పర్యవేక్షణలో ఈ పీహెచ్‌డీ చేయడం జరిగింది. తాను చేసిన పరిశోధన 5జీ మెబల ఉపయోగాలు ఓ.ఎఫ్.డిఎం సిద్ధాంతం ద్వారా త్వరగా సమాచారం త్వరగా ఇతర ప్రాంతాలకు చేరవేయడం చాలా సులభతరంగా ఉంటుందని, అలాగే 5జీలో ఉపయోగించే కొన్ని మోడ్యులేషన్స్ స్కీమ్‌ను కూడ అనుసంధానం చేయడం జరిగిందన్నారు. తద్వారా 5జీ మొబైల్ నెట్‌వర్క్‌ను సులభంగా ఆప్టిమైజేషన్ చేయడం సులభంగా ఉంటుందన్నారు. ఈ సంధర్భంగా కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ గంగిరెడ్డి, చైర్మెన్ డాక్టస్ సి.రామచంద్రారెడ్డి, వైస్‌చైర్మెన్ చొప్పా యల్లారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్‌రెడ్డి, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ నాగరాజు, డీన్స్, వివిధ విభాగాధాపతులు, అధ్యాపక బృందం షేక్ ఫయాజ్ బేగమ్‌ను అభినందించారు.

## అంగరంగ వైభవంగా శివకేశవుల కళ్యాణం



రాజంపేట అర్బన్, జూలై 22, ప్రభాతవార్త:

పద కవితా పితామహుడు అన్నమాచార్యుల జన్మస్థలమైన తాళ్లపాకలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం శివ కేశవుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శాస్త్రోక్తంగా వేదమంత్రాల మధ్య తిరుమల తిరుపతి దేవస్థానముల వేద పండితుల కామాక్షి సమేత సిద్ధేశ్వర స్వామికి, శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామికి నిర్వహించిన కళ్యాణం కన్నుల పడుగగా సాగింది. తిరుమల తిరుపతి దేవస్థాణముల ఒంటిమిట్ట దేవాలయాల సమూహ పర్యవేక్షణ అధికారి వై.హనుమంతయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కళ్యాణోత్సవం భక్తులకు ఆనంద పరవశంలో ముంచెత్తింది. శివకేశవులకు ఇరువురికి ఒకే వేదికపై కళ్యాణోత్సవం భక్తులను ఆనంద పరవశంలో ముంచెత్తింది. శికేశవులకు ఇరువురికి ఒకే వేదికపై కళ్యాణోత్సవం జరగడం తాళ్లపాకలోని ప్రత్యేకత కళ్యాణం అనంతరం సిద్ధేశ్వర స్వామి, చెన్నకేశవ స్వాములు గజ వాహణంపై మాడవీధులలో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. ప్రొద్దుటూరుకు చెందిన విజయలక్ష్మి రాజరాజేశ్వరి నందలూరు నాగిరెడ్డిపల్లెకు చెందిన భారతీయ బృందాలు తమ తమ కోలాటాలతో భక్తులను అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్‌పెక్టర్ బాలాజి, గురుస్వామి యాదవ్, వినోద్‌కుమార్, టిటిడి విజిలెన్స్ ఇన్స్‌పెక్టర్ నాగ సుబ్బారెడ్డి, సెక్యూరిటి గార్డ్ శేశాచలం, ఇన్చార్జి గంగులయ్య, హిందూధర్మ ప్రచార పరిషత్ జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ గోపిబాబు, ఆర్,స్వామి నాయక్, దర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ, భక్తులు పాల్గొన్నారు.

### అందరిని కలుపుకొని ఉక్కు ఫ్యాక్టరి సాధించేంతవరకు

## పోరాటం సాగిద్దాం

ప్రొద్దుటూరు, జూలై 22, ప్రభాతవార్త:



రాష్ట్ర విభజన అంశాలలో ప్రధానమైన కడప ఉక్కు ఫ్యాక్టరీని సాధించేంతవరకు అందిరితో కలిసి అందరిని కలుపుకొని పోరాటం సాగించేందుకు అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలని స్టీల్ ప్లాంట్ యునైటెడ్ ఫోరం కన్వీనర్ ఖలందర్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన ప్రధానమైన అంశాలు ప్రత్యేక హోదా కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో అనేక మంది యువతకు ఉపాధి అవకాశాలుంటాయన్నారు. కానీ 2014లో తెలుగు దేశం ప్రభుత్వంలో ఎంపీ రమేష్‌నాయుడు, బీటెక్ రవి మరియు జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డిలు ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం ఆమరణ నిరాహార దీక్షలు చేసిన సంగతిని ఆయన గుర్తు చేశారు. నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉక్కు ఫ్యాక్టరీ శంఖుస్థాపనతో వారు పోరాటాలు విరమించారన్నారు. కానీ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం మాత్రం నిలిచిపోయింది అన్నారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉక్కు ఫ్యాక్టరికి మరోచోట శంఖుస్థాపన చేసిన నిర్మాణ పనులు ముందుకు సాగలేకపోయాయన్నారు. ఇప్పటికైన మనమంతా ఏకమై ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమయంలో ఉక్కు ఫ్యాక్టరీని సాధించుకోలేక పోతే భవిష్యత్తులో కష్టతరమన్నారు. ముఖ్యంగా కూటమి మేనిఫెస్టోలో విభజన అంశాలలోని ప్రధానమైన ప్రత్యేక హోదా కడప ఉక్కు ఫ్యాక్టరీలను చేర్చకపోవడం దురదృష్టకరం అన్నారు. ఇప్పటికైన మనమంతా ఏకమై ఉక్కు ఫ్యాక్టరీ సాధించేంతవరకు పోరాటం చేయడానికి అన్ని ప్రజా సంఘాలను విధ్యార్ధి సంఘాలను కుల సంఘాలను విధ్యార్ధి సంఘాలను కుల సంఘాలను, ప్రజలను కలిసి రావాలని ఆహ్వానించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే కొన్ని రాజకీయ పార్టీలను కలిసి మద్దతు కోరతామన్నారు. అందకే స్టీల్ ఫ్యాక్టరీ యునైటెడ్ ఫోరంగా ఏర్పడి పోరాటం చేయడానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. గతంలో ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమానికి కన్వీనర్‌గా దేవగుడి నారాయణ రెడ్డి ఉన్నారన్నారు. వారంతా ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారని తెలిపారు. అందరం ఏకమై ప్రభుత్వంపై ఒత్తిడి తీర్చేందుకు కృషి చేద్దామన్నారు. అంతిమంగా కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణమే మన లక్ష్యంగా పోరాటం సాగిద్దాం అన్నారు. ఈ సమావేశంలో కో కన్వీనర్ సలీం, కో కన్వీనర్ కులాయప్ప, కార్యవర్గ సభ్యులు చంద్ర, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## భారీ పరిశ్రమల శాఖ మంత్రి పీజి భరత్‌ను కలిసిన అల్ హబీబా విద్యాసంస్థల చైర్మెన్ లయన్ పఠాన్ అక్బర్ ఖాన్

కడప, జూలై 22, ప్రభాతవార్త:

ప్రముఖ విద్యాసంస్థల అధినేత, సామాజిక కార్యకర్త, లయన్ పఠాన్, అక్బర్ ఖాన్, భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌ను కలిసి అనేక అంశాలపై సోమవారం నాడు చర్చించారు. ముఖ్యంగా రాష్ట్రంలో రెండవ అతిపెద్ద సామాజిక వర్గమైన ముస్లింలు ఆర్థికపరంగా, విద్యాపరంగా వెనుకబడి ఉన్నారని వారిని అభివృద్ధి పథంలోకి నడిపించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాన్ని దేనిని ఆయన మంత్రికి స్పష్టం చేశారు. కర్నూలు జిల్లాలో అత్యంగ ప్రతిష్టాత్మకంగా, చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో, రాష్ట్రంలో రెండవ అధికార బాష అయిన ఉర్దూ చదివే విధ్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కర్నూలు జిల్లాలోని డాక్టర్ అబ్దుల్ హాక్ ఉర్దూ విశ్వవిద్యాలయం గత కొద్ది సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని, విశ్వవిద్యాలయంలో పేద విధ్యార్థుల కొరకు హాస్టల్ భవణాలు లేవని, పరిపాలన భవణాలు లేక అభివృద్ధి కుంటూపడిందన్నారు. మరియు ప్రస్తుత విశ్వవిద్యాలయం బాడుగ బిల్డింగ్‌లో నడుస్తోందని, దీనిని వెంటనే ఓర్వకల్లులోని ప్రభుత్వం కేటాయించిన 500ఎకరాల స్థలంలో శాశ్వత భవణాలు నిర్మించాలని మంత్రికి నివేదించారు. అందుకు మంత్రి స్పందిస్తూ డాక్టర్ అబ్దుల్ హాక్ విశ్వవిద్యాలయం కర్నూలు జిల్లాకు ప్రతిష్టాత్మకమైనదని, తొందరలో ముఖ్యమంత్రితో మాట్లాడి శాశ్వత భవణాల నిర్మాణం చేయబడతామన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా హాస్టల్ భవణాల నిర్మాణం చేపడతామన్నారు. విశ్వవిద్యాలయానికి శాశ్వత భవణాల నిర్మాణంతో పాటు, ఇతర పాలనాపరమైన భవణాల నిర్మాణం కూడ అతి త్వరలో ముఖ్యమంత్రితో చర్చించి చేయబడతామన్నారు. ముస్లిం సోదరులు అన్ని రంగాలలో కూడ వెనుకబడిన మాట వాస్తవమని అన్నారు.

## స్థలం ఆక్రమించారంటూ తహసీల్దార్‌కి ఫిర్యాదు

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 22, ప్రభాతవార్త:



కొత్తపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 200నందు అక్రమంగా ఆక్రమించిన ప్రభుత్వ భూమిపై చర్యలు తీసుకోవాలని సోమవారం స్థానిక ఎమ్మార్వోకి భారతీయ జవాన్ కిసాన్ పార్టీ రాయలసీమ కన్వీనర్ తీట్ల రవికుమార్ మరియు రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్ రెడ్డిలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా ఫిర్యాదు చేశారు. కొందరు ప్రైవేట్ వ్యక్తులు బ్రహ్మ పథం అంటూ సర్వే నెంబర్ 200లో దాదాపు 15సెంట్ల స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి, బేస్ మట్టము నిర్మించి చుట్టూ కంచ వేసుకొని ఉన్నారని, గత రెండు సంవత్సరాలుగా ఈ తంతు జరుగుతున్న స్థానిక పంచాయతీ అధికారులు కానీ రెవెన్యూ అధికారులు కానీ చర్యలు తీసుకోలేదని,ఈ ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించిన స్థలంలో గుడిని నిర్మిస్తామని చెబుతున్నారు అని, ఇక్కడ గుడి నిర్మించి వారి వారి వ్యాపారాలు అయిన యంత్రాలను అమ్ముకోవడం జాతకాలు చెప్పడం ద్వారా డబ్బులు సంపాదన మాత్రమే ధ్యేయంగా కనబడుతుందని, బ్రహ్మంగారి కాలజ్ఞాణ తత్వాన్ని ఆయన చూపిన మార్గాన్ని ఆచరించడానికి కాదని, సొంతంగా జాతకాలు చెప్పడానికి లేదా ఏ ఇతర కార్యక్రమాలకైన సొంతంగా స్థలం కొనుక్కోవాలని, బ్రహ్మంగారు తనను తాను ఏనాడు దేవుడిగా చెప్పుకోలేదని, ఇక ఆయన పేరు చెప్పుకొని ఇలా చేయడం భావ్యం కాదని ఈ సంధర్భంగా వారు ఫిర్యాదు చేశారు.

## ప్రజల సమస్యలు వేగవంతంగా పరిష్కరించాలి

రాయచోటి, జులై 22, ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన వినతులను వేగవంతంగా పరిష్కరించాలని డీఆర్‌వో సత్యనారాయణ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌వో సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

## హిందూ స్మశాన వాటిక స్థలాన్ని కాపాడండి

రాయచోటి, జులై 22, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని గున్నిగుండు రోడ్డులో సర్వే నెంబరు 801లో 6 82 సెంట్ల భూమిలో గత 50 సంవత్సరాలుగా పట్టణంలోని పలువురు హిందువులు మృదేహాలను అక్కడ వేసి స్మశాన వాటికగా ఉపయోగించుకుంటున్నారని జిల్లా కలెక్టరుకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా బీసీ సంఘం నేత ఈడగొట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రాయోటి పట్టణంలోని గుండి గుండ్ల రోడ్డు రాయల్ బేకరీ వీధిలో కృష్ణాపురం కొత్తపేట తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్దఎత్తున జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేయడంతో పాటు జిల్లా కలెక్టరుకు శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారఉ మాట్లాడుతూ ఆక్రమణదారుల నుంచి భూమిని ఆక్రమించి ప్రజల సంక్షేమార్ధం ఉపయోగించుకొని పేదల కోసం స్మశాన వాటిక భూమిని ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

